# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 339 | పేజీలు: 4 | వెల: 4/- | సోమవారం ● 24, జూన్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి





## పుష్పక్ హ్యాట్రిక్ సక్సెస్

బెంగళూరు,(నమస్తే ఉదయం):
పునర్వినియోగ వాహకనౌక 'పుష్పక్' ల్యాండింగ్ సామర్థ్యాన్ని మూడోసారి విజయవంతంగా పరీక్షించినట్టు ఇస్రో ప్రకటించింది. ఇప్పటికే రెండుసార్లు ఈ వాహకనౌకను పరీక్షించిన ఇస్రో ఆదివారం ఉదయం 7.10 గంటలకు చివరిసారిగా, మూడోసారి ల్యాండింగ్ ఎక్స్‌పెరిమెంట్(ఎల్ఈఎక్స్-03)ని విజయవంతంగా పరీక్షించింది. కర్ణాటకలోని చిత్రదుర్గలో ఉన్న ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్(ఏటీఆర్) వద్ద ఈ ప్రయోగం నిర్వహించారు.

మిగతా.. 2లో

## 26న కొత్త స్పీకర్ ఎన్నిక

### లోక్‌సభ సమావేశాలు నేటి నుంచే

**తొలి రెండు రోజులు ఎంపీల ప్రమాణ స్వీకారం**

**27న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం**

**ప్రొటెం స్పీకర్ అంశంపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వివాదం**

న్యూఢిల్లీ, జూన్ 23,(నమస్తే ఉదయం):
18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం నుంచి జరుగనున్నాయి. 24, 25 తేదీల్లో ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో కొత్తగా ఎంపీలుగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం ఉంటుంది. ఆ తర్వాత 26న లోక్‌సభ స్పీకర్ ఎన్నిక జరుగుతుంది. అనంతరం 27న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. రాష్ట్రపతి ప్రసంగ ధన్యవాద తీర్మానంపై చర్చ జూన్ 28న ప్రారంభం అవుతుందని, ప్రధాని మోదీ జూలై 2 లేదా 3న చర్చకు సమాధానం ఇచ్చే అవకాశం ఉన్నదని పార్లమెంట్ వర్గాలు తెలిపాయి. రాష్ట్రపతి ముర్ము సోమవారం రాష్ట్రపతి భవన్‌లో ప్రొటెం స్పీకర్‌గా నియమితులైన భర్తృహరి మహతాబ్ చేత ప్రమాణం చేయించనున్నారు. . కాగా, ఈ సమావేశాల తర్వాత స్వల్ప విరామం అనంతరం



జూలై 22న పూర్తి స్థాయి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు ఉభయ సభలు తిరిగి సమావేశం కానున్నాయని పార్లమెంట్ వర్గాలు వెల్లడించాయి.

**దళితుడైనందువల్లే బీజేపీ వివక్ష!**


ప్రొటెం స్పీకర్ అంశంపై అధికార ఎన్డీయే, విపక్ష ఇండియా కూటమి మధ్య వివాదం కొనసాగుతున్నది. లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా ఏడు సార్లు ఎంపీగా ఎన్నికైన భర్తృహరి మహతాబ్‌ను నియమించినట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఇటీవల చేసిన ప్రకటనపై ఇండియా కూటమి నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. భర్తృహరి కంటే కాంగ్రెస్ ఎంపీ కే సురేశ్ సీనియర్ అని, దళితుడైనందు వల్లే సురేశ్‌కు ప్రొటెం స్పీకర్ పదవి ఇవ్వలేదని ఆరోపిస్తున్నారు. విపక్షాల ఆరోపణలపై కిరణ్ రిజిజు స్పందిస్తూ ప్రొటెం స్పీకర్‌గా మహతాబ్ ఎంపికను సమర్థించుకున్నారు. మహతాబ్ వరుసగా ఏడుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారని, సురేష్ అలా కాలేదని చెప్పారు. సురేశ్ 2004 ముందు నాలుగుసార్లు, ఆ తర్వాత వరుసగా నాలుగుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రొటెం స్పీకర్ అంశం లోక్‌సభ సమావేశాల్లో హాట్ టాపిక్‌గా మారే అవకాశం కనిపిస్తున్నది.



## కేసీఆర్‌కు కాంగ్రెస్ మరో షాక్

- కాంగ్రెస్‌లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్
- కండువా కప్పి ఆహ్వానించిన సీఎం రేవంత్
- పోచారం షాక్‌తో కోలుకోని బీఆర్ఎస్
- అంతలోనే మరో ఎదురుదెబ్బ

హైదరాబాద్ (నమస్తే ఉదయం):
ఇటీవలి పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క స్థానం కూడా గెలవని బీఆర్ఎస్‌కు శరపరంపరంగా షాకులు తగులుతున్నాయి. రెండు రోజుల క్రితమే కేసీఆర్‌కు ఝలక్ ఇచ్చి, కాంగ్రెస్‌లో చేరిన మాజీ స్పీకర్, సీనియర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ఇచ్చిన షాక్ నుంచి ఇంకా కోలుకోని కేసీఆర్‌కు.. తాజాగా జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ మరో ఝలక్ ఇచ్చారు. ఆయన కారు దిగి కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన సంజయ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను కాంగ్రెస్‌లో చేరుతున్నానని, రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతోనే కాంగ్రెస్‌లోనే చేరినట్లు సంజయ్ వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తనను ఆకర్షించాయన్నారు. అటు సీఎం రేవంత్‌రెడ్డి సైతం.. తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరాలన్న ఎమ్మెల్యే సంజయ్ తీసుకున్న



నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు ఇక భవిష్యత్తు లేదని, కారు షెడ్డుకుపోయిందని వ్యాఖ్యానిం చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో వచ్చిన సంజయ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి స్వాగతించారు.

## సగం మందే హాజరు

**1,563 మందికి మళ్లీ నీట్ పరీక్ష పెడితే రాసింది**

**813 మందే.. అక్రమాలపై సీబీఐ ఎఫ్ఐఆర్**

**పట్నా, గోధ్రాలో.. ప్రత్యేక బృందాల దర్యాప్తు**

**నీట్ పేపర్‌ను 30 మందికి అమ్మారు!**

**బిహార్‌లో అరెస్టైన ముగ్గురు నిందితుల వెల్లడి**

**కేంద్రానికి బిహార్ ఈవోయూ 6 పేజీల నివేదిక**

**మరో 17 మంది డిబార్.. ఐదుగురు అరెస్ట్**

**మహారాష్ట్రలోనూ లీకైన నీట్ ప్రశ్నపత్రం?**

న్యూఢిల్లీ, (నమస్తే ఉదయం):
గ్రేస్ మార్కులు ఇచ్చిన 1563 మందికి జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఆదివారం మళ్లీ నీట్ పరీక్ష నిర్వహిస్తే.. వారిలో 813 (52 శాతం) మందే హాజరయ్యారు. మిగతా 750 మందీ డుమ్మా కొట్టేశారు. మేఘాలయ, హరియాణా, ఛత్తీసగఢ్, గుజరాత్, చండీగఢ్‌లోని పరీక్షా కేంద్రాల్లో ఈ ఎగ్జామ్ నిర్వహించగా.. చండీగఢ్ కేంద్రంలో పరీక్ష రాయాల్సిన ఇద్దరూ హాజరు కాలేదు. ఛత్తీసగఢ్‌లో రెండు కేంద్రాల్లో 602 మంది పరీక్ష రాయడానికి ఏర్పాట్లు చేయగా.. కేవలం 291 మందే వచ్చారు. హరియాణాలో రెండు కేంద్రాల్లో 494 మందికి ఏర్పాట్లు చేయగా.. 287 మంది, మేఘాలయలో 464 మందికిగాను 234 మంది మాత్రమే పరీక్ష




రాశారు. గుజరాత్‌లో ఒకే ఒక్క అభ్యర్థి కోసం పరీక్ష పెట్టారు. మరోవైపు.. నీట్ కేసు దర్యాప్తున చేపట్టిన సీబీఐ.. ఆదివారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. కేంద్ర విద్యాశాఖ ఫిర్యాదు మేరకు.. నీట్-యూజీ 2024 పరీక్ష నిర్వహణలో కొన్ని రాష్ట్రాల్లో అవకతవకలు చోటుచేసుకున్నట్టు పేర్కొంటూ గుర్తు తెలియని వ్యక్తులపై ఐపీసీ సెక్షన్ 120-బి (నేరపూరిత కుట్ర), సెక్షన్ 420 (చీటింగ్) కింద కేసులు నమోదు చేసింది. ఇక.. నీట్, యూజీసీ నెట్‌ప్రశ్న పత్రాలు లీక్ అయిన నేపథ్యంలో.. ఆ రెండింటితోపాటు జేఈఈ మెయిన్, కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ సహా పలు ప్రవేశ, పోటీ పరీక్షలు నిర్వహించే ఎన్‌టీఏ వెబ్‌సైట్ హ్యాక్ అయ్యిందన్న వదంతులు విస్తృతంగా వ్యాపిస్తున్నాయి.

## అధికారుల కోసం బ్లాక్ బుక్ రెడీ చేశా..

- రేవంత్ రెడ్డి మూడు నెలల పింఛన్లు ఆపారు
- తెలంగాణ ప్రజలపై కేసీఆర్‌కు వున్న ప్రేమ రేవంత్ రెడ్డికి లేదు
- హుజురాబాద్ ప్రజలను ఇబ్బంది పెడితే తాట తీస్తాం
- పొన్నం.. వెంకటేశ్వరస్వామి టెంపుల్‌లో ప్రమాణానికి సిద్ధమా?
- పార్టీ మారిన ఎమ్మెల్యేలను ఎవరిని విడిచిపెట్టం
- ఎమ్మెల్యేలు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్ రెడ్డితో కలసి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 23 (నమస్తే ఉదయం):
రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే పింఛన్లు రెండు వేల నుండి నాలుగు వేల రూపాయలకు పెంచుతామని చెప్పారు. వికలాంగులకు నాలుగు వేల నుండి ఆరు వేలకు పెంచుతామని అన్నారు. సీఎం అయ్యాక రేవంత్ రెడ్డి



పింఛన్ల గురించి మర్చిపోయారు. ఇంట్లో అవ్వ,తాతకు పింఛన్ ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. మూడు నెలల పింఛన్లను రేవంత్ రెడ్డి ఆపారు. పింఛన్ల పై ఆధారపడిన అవ్వ,తాతలకు పింఛన్లు ఎందుకు ఇవ్వడం లేదు?

పింఛన్లపై రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తున్నా.

2004 నుండి 2014 వరకు పింఛన్ కేవలం 200 రూపాయలు మాత్రమే. కేసీఆర్ సీఎం అయ్యాక 2014 నుండి పింఛన్లను రెండు వేల రూపాయలకు పెంచారు. కేసీఆర్ సీఎం అయ్యాక 44 లక్షల మందికి పింఛన్లు ఇచ్చారు. 59 వేల కోట్లు పింఛన్లకు కేసీఆర్ కేటాయించారు. తెలంగాణ ప్రజలపై కేసీఆర్ కు వున్న ప్రేమ రేవంత్ రెడ్డికి లేదు.

వంద రోజుల్లో పింఛన్లు పెంచుతామని చెప్పిన రేవంత్ రెడ్డి ఎందుకు మాట తప్పారు? మేము ప్రశ్నిస్తే మాపై ఎదురుదాడి చేస్తున్నారు. కుటుంబానికి ఇద్దరికి పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వున్న నియోజకవర్గాల్లో ప్రోటోకాల్ పాటించడం లేదు.

మిగతా.. 2లో



## ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ క్యాంపస్‌ల ఏర్పాటుకు శ్రీకారం

- అన్ని నియోజకవర్గాల్లో ఈ ఇంటిగ్రేటేడ్ క్యాంపస్ నిర్మాణాలు
- పైలెట్ ప్రాజెక్టుగా కొడంగల్, మధిర నియోజకవర్గాలు
- మినీ ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి
- సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష

హైదరాబాద్, (నమస్తే ఉదయం):
రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయా లను అధునాతనంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం మరో అడుగు ముందుకేస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురు కుల పాఠశాలలను వేర్వేరు చోట్ల కాకుండా ఒకే ఇంటి గ్రేటేడ్ రెసిడెన్షియల్ క్యాంపస్లను ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టింది.

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ ఇంటిగ్రేటేడ్ క్యాంపస్‌లను నిర్మించనున్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజె క్టుగా కొడంగల్, మధిర నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటేడ్ క్యాంపస్‌ల నిర్మాణాలు చేపట్టనున్నారు. దశల వారీగా అన్ని నియోజకవర్గాల్లో ఈ క్యాంపస్ లను నిర్మిస్తారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుపై ఆదివారం సాయంత్రం ముఖ్యమంత్రి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి శాంతికుమారి సంబంధిత అధికారులతో సమీక్షిం చారు. ఇంటిగ్రేటేడ్ క్యాంపస్‌ల నిర్మాణానికి

మిగతా.. 2లో

## చిరంజీవితో బండి సంజయ్ భేటీ..

హైదరాబాద్, జూన్ 23 (నమస్తే ఉదయం):
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం నటుడు చిరంజీవిని కలిశారు. ఢిల్లీ బయలుదేరే ముందు సంజయ్.. జూబ్లీహిల్స్‌లోని చిరంజీవి నివాసానికి వెళ్లారు. ఆయనను చిరంజీవి సాదరంగా ఆహ్వానించారు. శాలువాతో సత్కరించి.. ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. "మీరు ఎంతో కష్టపడి పైకొచ్చారు. మీరు కేంద్ర మంత్రి కావడం చాలా ఆనందంగా ఉంది. మీ కృషికి తగిన పదవి లభించింది" అని సంజయ్‌ను ఉద్దేశించి చిరంజీవి వ్యాఖ్యానించారు.



## కర్ణాటకలో మద్యం ధరల తగ్గింపు..

**తెలంగాణలో 15 నుంచి 25 శాతం పెంపు!**

### ప్రముఖ బ్రాండ్లపై 12 నుంచి 15 శాతం తగ్గే అవకాశం

**సెమీ ప్రీమియం బ్రాండ్లపై కనీసం 10 శాతం తగ్గింపు**

**త్వరలోనే విధి విధానాలు ప్రకటించే అవకాశం**

హైదరాబాద్, జూన్ 23 (నమస్తే ఉదయం):
తెలంగాణ, కర్ణాటకలో ఒకే పార్టీ అధికారంలో ఉన్నది. అయితే, ఆ రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరలను తగ్గించాలని చూస్తుంటే.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఖజానాను నింపుకొనేందుకు మద్యం ధరలు పెంచేందుకు సమాయత్తం అవుతున్నట్టు తెలుస్తున్నది. జూలై 1 నుంచి ప్రీమియం మద్యం బ్రాండ్ల ధరలను తగ్గించేందుకు కర్ణాటక ప్రభుత్వం సిద్ధమైంది. ఈ తగ్గింపు 10 శాతం వరకు ఉండనున్నట్టు సమాచారం. ప్రీమియం విదేశీ బ్రాండ్ల ధరలనూ 12 నుంచి 15 శాతం తగ్గించే అవకాశం ఉన్నది. ఎక్సైజ్ ఆదాయాన్ని పెంచటం, రాష్ట్రంలోకి అక్రమంగా వస్తున్న మద్యం రవాణాను అరికట్టడమే లక్ష్యంగా ధరలను తగ్గించేందుకు అక్కడి ప్రభుత్వం సిద్ధమైంది. ధరల తగ్గింపుపై అభ్యంతరాల కోసం ఏడు రోజుల గడువు ఇస్తూ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేశారు.



**తెలంగాణలో 15 నుంచి 25 శాతం పెంపు?**

తెలంగాణ ప్రభుత్వం అన్ని బ్రాండ్ల లికర్ ధరల మీద 15 నుంచి 20-25 శాతం వరకు పెంచే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది. మద్యం ద్వారా ఎక్కువ ఆదాయాన్ని పొందేందుకే నిర్ణయం తీసుకుంటున్నట్టు సమాచారం. ధరలు పెంచితే ఏటా సరారుకు అదనంగా రూ.3 వేల నుంచి 3.5వేల కోట్ల వరకు అదనపు ఆదాయం సమకూరే అవకా శం ఉన్నది. ఆదాయ వనరుల సమీకరణపై ఏర్పడిన మంత్రివర్గం ఉపసంఘం ఇటీవలే సమావేశమైంది. ఏయే శాఖల నుంచి అదనంగా నిధుల సమీకరణ చేయొచ్చని చర్చ జరిగిందని, మద్యం రేట్ల పెంపు అంశం కూడా ప్రస్తావనకు వచ్చినట్టు సమాచారం. అయితే, తక్షణమే పెంచుతారా? లేదా ? అనే దానిపై స్పష్టత రాలేదు. పెంపుపై త్వరలోనే విధివిధానాలను ఖరారు చేస్తారని తెలిసింది.

జనరల్ న్యూస్ GENERAL NEWS
సోమవారం ● 24, జూన్ 2024
నమస్తే ఉదయం తెలుగు దినపత్రిక


## గద్వాల జిల్లా పోలీసులకు
# సేవా పథకాలు



**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 23(నమస్తే ఉదయం):**
గద్వాల జిల్లా ఏడుగురికి పోలీసులకు 2024 ఏడాది సేవా పథకాలు లభించాయి. పోలీస్ శాఖ లోని వివిధ పోలీస్ విభాగాల విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి గౌరవ డిజిపి సేవా పతకాలకు ఎంపికయ్యారు. జోగులాంబ గద్వాల్ జిల్లా నుండి సేవ పతకాలకు ఏ ఎస్ ఐ జి. ఈశ్వరయ్య( మల్దకల్), ఏ ఆర్ ఎస్ ఐ ఎస్. రాజశేఖర్ ( సాయుధ దళ కార్యాలయం) , హెడ్ కానిస్టేబుల్ పి. వేంకటేశ్వర్లు( ఆలంపూర్) ,హెడ్ కానిస్టేబుల్ రామి రెడ్డి (మనోపాడ్ ) , హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ (స్పెషల్ బ్రాంచ్ ) , వై. ఎల్లశివ చారి( సాయుధ దళ కార్యాలయం) , హెడ్ హెడ్ కానిస్టేబుల్ బి.శ్రీనివాసులు (సీసీఎస్)లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు జిల్లా నుండి సేవ పతకాలకు ఎంపికైన పోలీస్ అధికారులకు అభినందనలు తెలియజేశారు.




శ్రీ శివ సాయి కాలనీలోని ఠాకూర్ కిషన్ సింగ్ ఇంటి పక్కన పరిస్థితి, శ్రీ శివ సాయి కాలనీలోని ఈ రోడ్డును పట్టించుకోరా...

## మా వీధిలో పారిశుధ్య నిర్వహణ
# పనులు చేపట్టరా...

### చెత్త, వరద నీటితో తరచు ఇబ్బందులు

**బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీ వాసి ఠాకూర్ కిషన్ సింగ్ ఆవేదన**

**రాజేంద్రనగర్, జూన్23(నమస్తే ఉదయం):**
బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీ లో పారిశుద్ధ్య నిర్వహణ పట్టదా అని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. రచయితనగర్ సర్కిల్ పాలిశుద్ధ్య విభాగం సిబ్బంది, అధికారులు అప్పుడప్పుడు కాలనీకి వచ్చి చూస్తే సమస్యలు తెలుస్తాయని గుర్తు చేస్తున్నారు. కాలనీకి చెందిన టాకూర్ కిషన్ సింగ్ ఇంటి పక్కన ఉన్న రోడ్డులో చెత్త వేయడం , వరద నీటితో పాటు డ్రైనేజీ నీరు నిలిచి ఉండడం వలన ఇబ్బందులు పడుతున్నారు.

ఈ రోడ్డులో తుమ్మ చెట్లు ఏపుగా పెరిగి భయానక పరిస్థితులను తలపిస్తుంది. పక్కన ఉండే వారు కాగితాలను, చెత్తను మా ఇంటి వైపు పాం వేస్తున్నారని ఠాకూర్ కిషన్ సింగ్ ఆరోపిస్తున్నారు. తమ ఇంటి పక్కన చెత్త వారాల తరబడి ఉంటున్న ఎత్తడం లేదని గుర్తు చేస్తున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డిప్యూటీ ఈఈలు తమ కాలనీకి వచ్చి పరిశీలించాలని కోరుతున్నారు.

**కాలనీలో అధ్వాన్నంగా రోడ్లు :**

బుద్వేల్ నుంచి శ్రీ శివ సాయి కాలనీకి వచ్చే రోడ్లు గుంతల మయమై అధ్వానంగా తయారయ్యాయి. మూల మలుపుల వద్ద రోడ్లు తవ్వడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

గుంతల మయమైన, కంకర తేలిన రోడ్లపై ప్యాచ్ వర్క్ పనులు చేపట్టాలని ఠాకూర్ కిషన్ సింగ్ కోరారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఇంజినీరింగ్ విభాగం అధికారులు ఒకసారి కాలనీలో పర్యటించాలని విజ్ఞప్తి చేశారు.




## ఇల్లు లేని పేదలకు
# ప్రభుత్వం అందజేయాలి

### - సిపిఎం మండల కార్యదర్శి కురుమయ్య

**రాజేంద్రనగర్, జూన్ 23(నమస్తే ఉదయం):**
ఇల్లు లేని పేదలకు ప్రభుత్వం అందజేయాలని సిపిఎం రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జి కుర్మయ్య అన్నారు. ఆదివారం కాటేదాన్‌లోని సిపిఎం కార్యాలయంలో శంషాబాద్, రాజేంద్రనగర్, గండిపేట్ మండలాలలో నివసించే పేదలకు ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు ,ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నీరటి మల్లేష్, సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జి కురుమయ్య జి విక్రమ్ కుమార్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ... రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదలను దృష్టిలో ఉంచుకొని వెంటనే స్పందించి ఎక్కడికక్కడ పేదలను గుర్తించి ఇంటి స్థలము ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్న పేదలు పేదలుగానే ఉన్నారని అన్నారు.

కనీసం ఇప్పుడైనా అర్హులైన పేదలందరికీ ఇల్లు నిర్మించి ఇల్లు స్థలం లేని వారికి స్థలాన్ని కేటాయించి ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఈ పవన్ కుమార్, స్వామి, రామ్మోహన్, జంగయ్య ,మోహన్, అనురాధ ,సువార్త, జయమ్మ ,గణేష్, లావణ్య, గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పుష్పక్ హ్యాట్రిక్ సక్సెస్


(మొదటి పేజీ తరువాయి)

ఇందులో భాగంగా ముందుగా భారత వాయుసేనకు చెందిన చినూక్ హెలికాప్టర్ ద్వారా రన్‌వేకు 4.5 కిలోమీటర్ల దూరంలో, గగనతలంలో 4.5 కిలోమీటర్ల ఎత్తు నుంచి పుష్పక్‌ను వదిలిపెట్టారు. ఇది ప్రతికూల పరిస్థితులను, పరీక్షలో భాగంగా కల్పించిన అవాంతరాలను ఎదుర్కొని దానికదే ముందుగా నిర్దేశించిన రన్‌వేపై సురక్షితంగా ల్యాండ్ అయ్యింది.

# ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ క్యాంపస్‌ల ఏర్పాటుకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ఆర్కిటెక్చర్స్ రూపొందించిన పలు నమూ నాలను పరిశీలించారు. నాణ్యమైన విద్యా బోధనకు వీలుగా తరగతి గదులతో పాటు, విద్యార్థులకు అన్ని వసతులుండేలా అధునాతన భవనాలు నిర్మించాలని



సూచించారు. అందు బాటులో ఉన్న స్థలాలకు అనుగుణంగా నమూనాలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఇంటర్నేషనల్ స్కూల్స్‌కు ధీటుగా ఈ భవనాలు నిర్మించాలని ఆదేశించారు.

దాదాపు 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలోని ప్రాంగణంలో ఈ సమీకృత గురుకులాల సముదాయం ఏర్పాటు చేయను న్నారు. ఒకే చోట ఈ భవనాలు నిర్మించి మినీ ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో విద్యార్థుల ప్రతిభా పాటవాలతో పాటు పోటీ తత్వం పెరుగు తుందని, కుల, మత వివక్ష తొలిగిపోతుందని ప్రభుత్వం సంక ల్పించింది. గురుకులాల నిర్వహణ, పర్యవేక్షణ, అజమాయిషీ మరింత సమర్థంగా నిర్వహించే వీలుంటుందని భావిస్తోంది.

## అధికారుల కోసం
# బ్లాక్ బుక్ రెడీ చేశా..

(మొదటి పేజీ తరువాయి)

కళ్యాణలక్ష్మి చెక్కులను మాకు తెలియకుండా పంపిణీ చేస్తున్నారు.

హుజురాబాద్ నియోజకవర్గంలో ఎమ్మార్వోలకు స్వయంగా లెటర్ రాసినా మంత్రి రావాలని చెక్కులను ఆపుతున్నారు. మా హుజురాబాద్ ప్రజలను ఇబ్బంది పెడితే తాట తీస్తాం. 27 వ తేదీతో కళ్యాణలక్ష్మి చెక్కుల కాలపరిమితి ముగుస్తుంది. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వాలని మేము అడుగుతామని భయపడుతున్నారా.?

అధికారం ఎవరికి శాశ్వతం కాదు...? అధికారుల కోసం బ్లాక్ బుక్ రెడీ చేశా బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అధికారులకు బ్లాక్ డేస్ వుంటాయి.చెక్కులను ఎమ్మెల్యేకు ఇవ్వవద్దని మంత్రి ఎమ్మార్వోలకు ఆదేశాలు ఇస్తున్నారు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వున్న చోట వారే కళ్యాణలక్ష్మి చెక్కులను ఇస్తున్నారు. అధికారులు ప్రోటోకాల్ ప్రకారం చెక్కులు పంచకపోతే హై కోర్టుకు వెళ్తాను.

హుజురాబాద్ ఎమ్మెల్యేకు చెక్కులు ఇవ్వవద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్డీవో,ఎమ్మార్వోలకు చెబుతున్నారు. ఫ్లై యాష్ రవాణాలో నాకు పొన్నం ప్రభాకర్ లీగల్ నోటీసులు పంపించారు. మీ లీగల్ నోటీసులకు మా లీగల్ టీమ్ లీగల్ గా సమాధానం చెప్తుంది. అధిక లోడ్‌తో లారీలు నడిపవచ్చా...? రవాణా మంత్రిగా పొన్నం ప్రభాకర్ సమాధానం చెప్పాలి. పొన్నం ప్రభాకర్ ప్రమేయం లేకపోతే ఓవర్ లోడ్ లారీలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?

ఫ్లై యాష్ రవాణాలో పొన్నం ప్రభాకర్ డబ్బులు తీసుకోకపోతే బుధవారం టీటీడీ వెంకటేశ్వరస్వామి టెంపుల్ లో ప్రమాణానికి సిద్ధమా? బుధవారం రోజు పొన్నం ప్రభాకర్ రాకపోతే మరిన్ని నిజాలు బయటపెడతాము

బిఆర్ఎస్ పార్టీకి 34 మంది ఎమ్మెల్యేలు,28 మంది ఎమ్మెల్సీలు,4 రాజ్యసభ సభ్యులు ఉన్నారు. ఒకరిద్దరు ఎమ్మెల్యేలు పార్టీ మారితే బిఆర్ఎస్ కు వచ్చే నష్టం లేదు. ఐదు సంవత్సరాల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. ఐదుగురు ఎమ్మెల్యేలు వున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది.

కేసీఆర్ కంటే ఎక్కువ అభివృద్ధి చేసిన రాష్ట్రాన్ని చూపించే ధైర్యం ఎవరికైనా వుందా? పార్టీ మారిన ఎమ్మెల్యేలను ఎవరిని విడిచిపెట్టం.

మీ లొసుగులన్ని బయటపెడతాము. హుజురాబాద్‌లో ఈటల రాజేందర్ పార్టీ మారితే బిఆర్ఎస్ జెండా ఎగరలేదా? పార్టీ కంటే పెద్ద ఎవరు కాదు.

ప్రతి ఎమ్మెల్యే గుర్తు పెట్టుకోవాలి. నేను ఎమ్మెల్సీగా ఉన్న పుడు ఈటెల రాజేందర్‌ను అధికారులు పిలిచారు. ఈటల రాజేందర్ ఎమ్మెల్యేగా ప్రభుత్వ కార్యక్రమాలకు రాలేదు. నేను ఎమ్మెల్యేగా నరేంద్రమోదీ, రేవంత్ రెడ్డి,పొన్నం ప్రభాకర్ వచ్చినా ప్రభుత్వ ప్రోగ్రామ్ లో పాల్గొంటా.



శ్రీ వీరభద్ర స్వామీని దర్శించుకుంటున్న భక్తులు

## శ్రీ వీరభద్ర స్వామీ దేవాలయ
# ద్వితీయ వార్షికోత్సవం

### అన్నదానంలో పాల్గొన్న బస్తీ పెద్దలు, దేవాలయ కమిటీ సభ్యులు

### బుద్వేల్ బస్టాప్‌లో సంబరంగా వేడుకలు

**రాజేంద్రనగర్, జూన్23(నమస్తే ఉదయం):**
రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ ప్రధాన రహదారిపై గల శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం పునర్నిర్మాణం జరిగి రెండు సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ఆదివారం రెండో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారి అభిషేకంతో పూజా కార్యక్రమాలను ప్రారంభించారు స్థానిక ప్రాంతాలకు చెందిన వందలాది మంది భక్తులు వార్షికోత్సవ మహా పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం బస్తీ పెద్దలు, దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్న దాన కార్యక్రమంలో స్థానిక ప్రాంతాలకు చెందిన వందలాది మంది పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు . బండ్లగూడ కాళీ మందిర్ ప్రాంతానికి చెందిన జై భవాని భజన మండలి శివరాం బృందం ఆలపించిన భక్తి గీతాలు విశేషంగా ఆ కట్టుకున్నాయి. భజన బండలి బృందంతో పాటు స్థానిక ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు ఈ భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. రెండో వార్షికోత్సవం సందర్భంగా దేవాలయాన్ని చూడముచ్చటగా అలంకరించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా దేవాలయ కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు చేపట్టారు.



అన్నదానంలో పాల్గొన్న బస్తీ పెద్దలు, దేవాలయ కమిటీ సభ్యులు

# బిహార్‌లో కూలిన మరో బ్రిడ్జి

**మోతీహారి, జూన్ 23,(నమస్తే ఉదయం):**
బిహార్‌లో మరో బ్రిడ్జి కూలింది. తూర్పు చంపారన్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఓ వంతెన ఆదివారం కూలిపోయింది. ఆ రాష్ట్రంలో గడిచిన వారం రోజుల్లో బ్రిడ్జి కూలిపోవడం ఇది మూడోసారి. ఘోరసహన్ బ్లాక్‌లో జరిగిన ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదు. రాష్ట్ర గ్రామీణ పనుల శాఖ(ఆర్‌డబ్ల్యూడీ) ఓ కాలువపై రూ. 1.5 కోట్లతో నిర్మిస్తోన్న ఈ బ్రిడ్జి పూర్తవకుండానే కూలింది. ఆర్‌డబ్ల్యూడీ శాఖ చీఫ్ సెక్రటరీ దీపక్ సింగ్ మాట్లాడుతూ... బ్రిడ్జి కూలడంపై శాఖాపరమైన విచారణకు ఆదేశించామన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.





## కిస్మత్ పూర్‌లోని ఆదరణ హెూంలో కోరని ఉదయ్ కిరణ్ జన్మదిన వేడుకలు

**రాజేంద్రనగర్, జూన్23(నమస్తే ఉదయం) :**
కిస్మత్ పూర్ ఆదరణ అనాధ ఆశ్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్ కుమారుడు కోరని ఉదయ్ కిరణ్ (టోనీ) పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కోరని ఉదయ్ కిరణ్ అనాధ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి పిల్లలందరికి స్వీట్స్,పండ్లు పంపిణీ చేసారు.అనంతరం చిన్నారులతో కలిసి భోజనం చేశారు.చిన్నారుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కోరని దయానంద్ మాట్లాడుతూ...అనాధ విద్యార్థుల సమక్షంలో ఆ కుమారుడి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.అనాధ పిల్లల అవసరాలు తీర్చేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు.ఈ ఆశ్రమానికి భవిష్యత్తులోనూ తన వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

## కరాటే కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన కొత్తకోట విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన కరాటే పేరెంట్స్

**కొత్తకోట, జూన్ 23(నమస్తే ఉదయం):**
కరాటే లో విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచి బెల్ట్ సర్టిఫికెట్లు సాధించారని క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. కొత్తకోట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో గాడ్స్ ఆన్ వారియర్స్ చోటు ఖాన్ కరాటే డు ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ , కలర్ బెల్టు గ్రేడింగ్ టెస్ట్ జరిగింది . ఈ బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో కలర్ బెల్ట్ 16 విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ఎల్లో బెల్ట్ సాధించిన వసుంధర, ది మహేంద్ర



,జీ జాస్మిత , కే బృందా , వి విహాన్, జై పవన్ కుమార్ , ఎస్ పౌల్సన్ ,పూర్ణ ప్రసాద్, ఎస్ డేవిడ్, ఆరెంజ్ బెల్ట్ కే వైష్ణవి , గ్రీన్ బెల్ట్ కే రోహిణి కే అక్షయ కే కార్తీక్ బ్లూ బెల్ట్ సిహెచ్ అభినవ్ మెరున్ బెల్ట్ శ్రీజ ఏ అభిజిత్ బ్లాక్ బెల్ట్ సాధించారు .ఈ విద్యార్థులందరినీ కరాటే పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొని విద్యార్థులకు బెల్టు సర్టిఫికెట్ల అందిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మెగా కార్యక్రమంలో క్లబ్బు డిప్యూటీ ఫౌండర్స్ జి హరీష్ యాదవ్, జాఫర్, సాదిక్ బాబా, అజ్మీర్ , కార్తికేయ యాదవ్, సురేందర్ ,అరవింద్ ,ఏ కంబరి హర్షవర్ధన్ ,పవన్ తేజ్ యాదవ్, ఎస్ కె గౌస్ పాషా పాల్గొన్నారు.

## పాపిరెడ్డి నగర్ రెడ్డి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడుగా దొడ్ల రామిరెడ్డి ఏకగ్రీవంగా నియామకం...

**కూకట్‌పల్లి, జూన్ 23 (నమస్తే ఉదయం):**
శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలో పాపిరెడ్డి నగర్ రెడ్డి సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశంలో డివిజన్ పరిధిలోని స్థానిక రెడ్డి సోదరులు ఏకగ్రీవంగా అదే ప్రాంతానికి చెందిన దొడ్ల రామ్ రెడ్డిని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం సోదరులు దొడ్ల రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు డివిజన్ పరిధిలో ఎవరికి ఏ సమస్య తలెత్తినా తన వంతు కృషి చేస్తానని, అదేవిధంగా సంక్షేమ సంఘంలో సభ్యులందరికీ అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరం అందించి



పాపిరెడ్డి కాలనీ రెడ్డి అసోసియేషన్ అధ్యక్షుడి రామ్ రెడ్డిని సన్మానిస్తున్న సభ్యులు

సంఘం అందరి సహకాంతో అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని హామీ ఇచ్చారు. సంక్షేమ సంఘం ఎన్నికలలో రామిరెడ్డి గెలుపొందడం అభినందనీయమని అన్నారు.
పాపి రెడ్డి నగర్ కన్టెస్టెండ్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... రెడ్డి సంక్షేమ సంఘం ప్రతి కాలనీకి, అన్ని సంఘాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మలేషియన్ టౌన్షిప్‌లో నూతన తూర్పు ద్వారాన్ని ప్రారంభించిన ఎంపీ ఈటెల రాజేందర్...

**కూకట్‌పల్లి, జూన్ 23 (నమస్తే ఉదయం):**
కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కేపిహెచ్బి డివిజన్ 114 మలేషియన్ టౌన్షిప్ (రేన్ ట్రీ పార్క్) నందు నూతనంగా (తూర్పు ద్వారం అర్చ్ మరియు బూమ్ బారియర్ ప్రాజెక్ట్) రెండవ గేటును కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీ ఈటల రాజేందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, మలేషియన్ టౌన్షిప్ అధ్యక్షులు కాకర్ల సురేష్, ఉపాధ్యక్షులు డీ.కృష్ణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అల్లూరి సీతారామరాజు, సహాయ కార్యదర్శి సత్యనారాయణ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

### ప్రతి ఒక్కరూ 4 మొక్కలు నాటాలనే సంకల్పం తీసుకోవాలి : బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్

**రాజేంద్రనగర్,జూన్ 23(నమస్తే ఉదయం):**
పర్యావరణ పరిరక్షణలో సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అప్పుడే భవిష్యత్ తరాలకు సంపూర్ణ ఆరోగ్యం ఇచ్చిన వాళ్ళం అవుతామని బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ బస్తీలో ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటారు.

మూల శ్రీనివాస్ గౌడ్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు మల్లేష్ చారితో కలిసి మొక్కలు నాటి అందరిలో స్ఫూర్తిని నింపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చెట్లు మానవాళి జీవనానికి అవసరమైన ఆక్సిజన్ ను అందిస్తాయని తెలిపారు.

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని,మొక్కలతోనే మానవ మనుగడ ఆధారపడి ఉంటుందన్నారు.ప్రతి ఒక్కరు తన గురించి,తన ఆరోగ్యం గురించి చెట్లు పెంచాల్సిన అవసరం ఉందన్నారు.మొక్కలు నాటడం వల్ల భావితరాలకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.ఆక్సిజన్ లేకుండా మూడు నిమిషాల కన్నా ఎక్కువగా జీవించలేమని పది సంవత్సరాల వయసు గల వృక్షాలు ఆక్సిజన్ అందిస్తాయని తెలిపారు.ఆక్సిజన్ కొరకు పది సంవత్సరాల ముందు నుంచే మొక్కలు నాటాల్సిన అవసరాన్ని గుర్తించాలని సూచించారు.నీరు లేకుండా రెండు రోజులు కూడా జీవించమని,

ఏడాదిలో కేవలం రెండు మూడు నెలల పాటు కురిసే వర్షాల కోసం మొక్కలు పెంచడం ఎంత అవసరమో అవగాహన కల్పించాలని తెలిపారు.సకల ప్రాణ కోటి జీవించటానికి అవసరమైన గాలి, నీరు, ఆహారం, మంచి వాతావరణం లభించటానికి ఎంతో ముందు జాగ్రత్తగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.కాబట్టి మొక్కల పెంపకం ఎంత అవసరమెంతో ప్రతి ఒక్కరు



మొక్క నాటుతున్న మూల శ్రీనివాస్ గౌడ్

గమనించాలని సూచించారు.ప్రతీ బస్తీలలో మొక్కలను నాటి అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించడం సామాజిక బాధ్యతన్నారు. రాబోయే తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కల పెంపకాన్ని విరివిగా చేపట్టాలని తెలిపారు.

### మొక్కలు నాటి వదిలేస్తే సరిపోదు

మొక్కలు నాటి వదిలేస్తే సరిపోదని,వాటి సంరక్షణలో నిర్లక్ష్యం చేయకుండా నాటిన ప్రతీ మొక్కను సంరక్షించి అవి వృక్షాలయ్యే వరకు ప్రతీఒక్కరం కృషిచేయాలన్నారు.పరిసరాల పచ్చదనంతో ప్రజల జీవనం ఆరోగ్యకరంగా,ఆనందకరంగా ఉంటుందని తెలిపారు. మొక్కల సంరక్షణలో ఎలాంటి లక్ష్యం చేయొద్దని వివరించారు.ఈ కార్యక్రమంలో బీజేవై అధ్యక్షులు రాకేష్ గౌడ్,మహిళా మోర్చా నాయకురాలు పద్మ,సప్న,గిరిజన అధ్యక్షుడు ప్రకాష్ నాయక్,నాయకులు గోపాల్,సందీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### కాంగ్రెస్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి

**కొత్తకోట, జూన్ 23(నమస్తే ఉదయం):**
రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని కాంగ్రెస్ వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తకోట పట్టణ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఎన్ని క్రమము ఇచ్చినా రెండు లక్షల రుణమాఫీ ప్రకటించటం పట్ల ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.

కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగారపు బీచ్ పల్లి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొత్తకోట పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లెపాగు ప్రశాంత్, మాజీ జెడ్పిటిసి సభ్యులు పీజే.బాబు మాట్లాడుతూ... రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ గురించి తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రైతు రుణమాఫీకి మంత్రివర్గం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలపటం సంతోషకరమన్నారు. వరంగల్ డిక్లరేషన్ లో జాతీయ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మొదటి హామీ 2 లక్షల రైతులు రుణ మాఫీని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం హర్షనీయమన్నారు.

కాంగ్రెస్ రైతుల పక్షాన ఎల్లప్పుడూ ఉంటుందని రైతులకు ఎప్పుడు ప్రాధాన్యత ఇవ్వడమే జరుగుతుందని ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడం పంటల బీమా పథకాన్ని తీసుకురావడం రైతు కు భరోసా పెంచడం ప్రతి విషయంలో రైతు అభివృద్ధి కోసం పాటుపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర రైతన్నకి కాంగ్రెస్




పార్టీ ప్రభుత్వం ఎప్పటికీ అండగా ఉంటుందన్నారు.
ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కార్యదర్శులు ఎన్ జే బోయజ్, పాపయ్య గారి కృష్ణారెడ్డి, ఆమడబాకుల సత్య రెడ్డి, రామకృష్ణాపురం మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, చర్లపల్లి శేఖర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సలీం ఖాన్, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, కొత్తకోట మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి, కొత్తకోట మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు జె యం మిషేక్, రాష్ట్ర ఫిషర్ మ్యాన్ కార్యదర్శి సంద వెంకటేష్, కొత్తకోట మండల ప్రచార కార్యదర్శి పి. మోహన్ రెడ్డి , కొత్తకోట పట్టణ కార్యదర్శి రవీందర్ రెడ్డి, జె సి బి రాము, బి సి సెల్ పట్టణ అధ్యక్షులు కరాటే శీను, మాజీ డైరెక్టర్ పి నరేందర్ సాగర్, డబ్బు లక్ష్మన్న,కదిరి సాయిల్ యాదవ్, ముంత సాయిలు యాదవ్, జి సాయిరాం యాదవ్, ,పి శ్రీనివాస్ రెడ్డి, జె సుభాష్, ఎం. భాస్కర్, నా ఢిల్లీ వహీద్ , లక్శయ్య బాబాయ్, గంగు రంగారెడ్డి, శివ కుమార్ రెడ్డి, జె జాన్, రాము, రాఘవేంద్ర గౌడ్, కదిరి మహేష్, సిరాజ్ భాయ్, పెంటన్న యాదవ్, సాయిలు యాదవ్, విశ్వనాథం, కానయపల్లి గోకరన్న, సిమ్మి యాసోన్, సైకిల్ షాప్ జబ్బార్, టైలర్ గఫార్, సిరాజ్ బాయ్,, వి శ్యాం కుమార్, సజాద్ అలీ, ఎండి ముజీబ్, ఎండి తయాబ్, కొత్తకోట పట్టణ సహాయ కార్యదర్శి మతిన్, అజ్జు, అలీమ్, మహేష్, భాస్కర్, కొత్తకోట పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఇజాజ్ అలి,బాబు,కర్ణ కుమార్, జి రాములు, రాముడు,కృష్ణయ్య, మధ్యమొని అంజన్న యాదవ్, కదిరే మహేష్, , రవి, అంజి, సాయికుమార్,డి శ్రీకాంత్, ముద్దు నవీన్ రెడ్డి , మహేశ్వర్ రెడ్డి , కురుపయ్య, శ్రీనివాసులు,కార్తీక్,సోషల్ మీడియా కన్వీనర్ నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ త్యాగం మరువలేనిది


### - కార్పొరేటర్ మొండ్ర సంగీత గౌరీశంకర్

### శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దాం..

### శ్యాంప్రసాద్ ముఖర్జీ కలలు కన్న ఒకేదేశం..

### అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మొండ్ర సంగీత గౌరీశంకర్

**రాజేంద్రనగర్,జూన్ 23(నమస్తే ఉదయం):**
శ్యాం ప్రసాద్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మొండ్ర సంగీత గౌరీశంకర్ అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన దినోత్సవం ఆదివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మొండ్ర సంగీత గౌరీశంకర్, జిల్లా కార్యదర్శి మొండ్ర కొమరయ్యలు హాజరై శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశం కోసం శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగం మరువలేనిదని తెలిపారు. 'ఒకే ప్రధాని..ఒకే జెండా ఒకే చట్టం'అనే నినాదంతో జన సంఘ్



శ్యామ్ ముఖర్జీకి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్

వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ దేశం కోసం ప్రాణాలర్పించారని గుర్తుచేశారు.
భారతదేశమంతా అంత్యోదయ లక్ష్యంగా పని చేయాలన్నారు. ప్రతి ఒక్కరు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగించాలని సూచించారు. జనసంగ్ వ్యవస్థాపకులు మానవత వాది దేశం కోసం,దేశ రక్షణ కోసం అనేకమైన సేవలు చేసినటువంటి గొప్ప మహా నాయకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అన్నారు.ఒకే దేశం, ఒకేప్రధాని, ఒకే రాజ్యాంగం శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయమని అది ప్రస్తుతం అమలు చేయడం జరిగిందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, కాడేం సుధాకర్,మొండ్ర నరసింహ,శబాధ విజయ్ కుమార్,సులిగే వెంకటేష్,నల్లింగ్ రమేష్,జయనంద్ రెడ్డి,రావుల జగన్, కాకుళారం కృష్ణ,బాలకృష్ణ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



కోర్టు ఆదేశాలముందు నిర్మాణ భవనం




ప్రస్తుతం నిర్మాణం పూర్తి చేసుకున్న భవనం

# బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

## అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను బేకాతర్ చేస్తున్న కమిషనర్

### - ఈదమ్మ గారి లక్ష్మారెడ్డి

**బండ్లగూడ, జూన్ 23(నమస్తే ఉదయం):** అత్యున్నత న్యాయస్థానమైన హైకోర్టు ఆదేశించినా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ తో పాటు టౌన్ ప్లానింగ్ అధికారులు కోర్టు ఆర్డర్ ను పాటించడం లేదని హైదర్ షా కోర్ట్ ప్రాంతానికి చెందిన ఈదమ్మ గారి లక్ష్మారెడ్డి ఆరోపించారు. ఆదివారం ఆయన తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... హైదర్ షాకోట్ సర్వే నంబర్ 42/3 లో తనకు పట్టా భూమి ఉందన్నారు.ఇందుకు సంబంధించి రెవెన్యూ శాఖ తనకు పట్టా జారి చేసిందన్నారు. తన పట్టా స్థలంలోని 1050 గజాల స్థలంలో కూన అశోక్ గౌడ్ తన స్థలం గా నిర్మాణాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. దీంతో తాను 2017 జులై 20వ తేదీన అప్పటి గ్రామ పంచాయతీ అయినా హైదర్ షాకోట్ గ్రామపంచాయతీలో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో తన ఫిర్యాదుకు 851 వ నంబర్ అందించారని గుర్తు చేశారు. అయినా పనులను కొనసాగిస్తుండడంతో తాను 2019లో హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు.( డబ్ల్యుపి నంబర్ 13 715/ 2019) హైకోర్టు కు తాను పూర్తి దస్తావేజులను అందజేసినట్టు వెల్లడించారు. హైకోర్టు 2019వ సంవత్సరములో భవన నిర్మాణ పనులను ఆపివేసి ఏలాంటి పనులు నిర్వహించకుండా తగు చర్యలు చేపట్టాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు ఆదేశించిందన్నారు. గత కొన్ని రోజులుగా తిరిగి పనులను నిర్వహిస్తున్నారని ఇదే విషయాన్ని తాను ప్రస్తుతం ఉన్న కమీషనర్ తో పాటు టౌన్ ప్లానింగ్ అధికారులను కలిసి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. హైకోర్టు ఆదేశాలనే పట్టించుకోని అధికారులు సామాన్యుల ఫిర్యాదు లను పట్టించుకుంటారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంలో ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పనులను నిలుపుదల చేయాలని కోరారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల విషయమై తాను తిరిగి కోర్టుకు వెళ్తానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. న్యాయ పరంగా తాను ముందుకు వెళ్తానని అధికారులపై కఠినంగా చర్యలు తీసుకునేలా అధికారులను కోరుతానని వెల్లడించారు.




## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ

# వర్ధంతి వేడుకలు...

### దేశంలో ద్వంద్వ నీతికి చెక్ పెట్టిన మహనీయుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ

### 370 ఆర్టికల్ రద్దుకు పోరాడిన వ్యక్తి శ్యాం ప్రసాద్ ముఖర్జీ: శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్.

**కూకట్‌పల్లి, జూన్ 23 (నమస్తే ఉదయం):** శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (ఆత్మబలిదాన్ దివస్) సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీదావఖన చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన పేరు మీద రోడ్లకు విలువైపున మొక్కలు నాటి ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. కొంతమంది యువకులు భారతీయ జనతా పార్టీకి ఆకర్షితులైన రవి కుమార్ యాదవ్ సమక్షంలో బిజెపిలో చేరారు.

ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ అఖండ భారతావనిలో ఒకే జెండా, ఒకే రాజ్యాంగం, ఒకే నినాదం ఉండాలని గట్టిగా చెప్పిన గొప్ప మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని తెలిపారు. జాతీయ సమగ్రత, దేశ ప్రజల ఐక్యతను దెబ్బతీసే నాటి నెహ్రూ విధానాలను తీవ్రంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వ్యతిరేకించారని గుర్తు చేశారు. ప్రత్యేక సంస్థానంగా ఉన్న జమ్మూ కాశ్మీర్ వెళ్లాలంటే నాడు ఫర్మిషన్, 370 ఆర్టికల్ విధానాన్ని వ్యతిరేకించి రద్దు అయ్యేందుకు పోరాడి అక్కడే శ్యామ్ జీ ఆత్మబలిదానమైయ్యారని గుర్తు చేశారు. ఆయన ప్రాణత్యాగం వృధాకాకుండా దేశ ప్రజల అభీష్టం మేరకు ప్రధాని నరేంద్రమోడీ 370 ఆర్టికల్ రద్దు చేశారని కొనియాడారు. దేశం మొత్తం ఒక్కటే భారత రాజ్యాంగం అమలు చేస్తున్న ఘనత బీజేపీ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోకన్వీనర్ మని భూషణ్, రామరాజు, డివిజన్ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నర్సింగ్ రావు, రాజిరెడ్డి, నర్సింగ్ యాదవ్, కేశవ్ ,పర్వతాలు యాదవ్, నరసింహా చారి, బాలు యాదవ్, శ్రీకాంత్, నరేష్, రఘునాథ్, ఇంద్రసేనారెడ్డి, సిద్దయ్య, సాయి, విజయ్, రవి కుమార్, నరసింహా, గణేష్ ,రామ్ రెడ్డి శ్రీనివాసులు, రఘు, హరీష్ యాదవ్, స్రవంతి, కవిత, సంధ్య, అరుణ లోకేష్, కామరాజు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో ఒకే జెండా, ఒకే రాజ్యాంగమనే నినాదాన్ని గట్టిగా చాటిన వ్యక్తి శ్యాం ప్రసాద్ ముఖర్జీ...

### ఆర్టికల్ 370 విధానాన్ని వ్యతిరేకించిన వ్యక్తి శ్యాం ప్రసాద్ ముఖర్జీ...

### శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాల కనుగుణంగా నడుస్తున్న మోడీ

**కూకట్‌పల్లి, జూన్ 23 (నమస్తే ఉదయం):** భారతదేశంలో ఒకే జెండా, ఒకే రాజ్యాంగం అనే నినాదాన్ని గట్టిగా చాటి చెప్పిన వ్యక్తి శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ (జనసంఘ్) వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ (వర్ధంతి) సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ లాస్ట్ బస్ స్టాప్ దగ్గర బిజెపి డివిజన్ కార్యదర్శి తిరునగరి శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి శివాజీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బలిదాన్ దివాస్ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ హాజరై శ్యామ ప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ అక్టోబరు 21, 1951న ఢిల్లీలో శ్యాంప్రసాద్ ముఖర్జీ భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించాడని, ఆ పార్టీ సంస్థాపక అధ్యక్షుడిగా ముఖర్జీ వ్యవహరించాడు అన్నారు. నెహ్రూ సోషలిజానికి భిన్నంగా జనసంఘ్ పార్టీ స్వేచ్ఛా మార్కెట్ విధానానికి మద్దతు పలికింది అన్నారు. కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే భారత



జాతీయ కాంగ్రెసు విధానాన్ని ముఖర్జీ వ్యతిరేకించాడు అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ అయన ఆశయా సాధనలో భాగమైన ఆర్టికల్ 370 ని రద్దుచేసి కాశ్మీర్ సమస్యకు పరిష్కారం చూపి ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా నరేంద్ర మోడీ నడుస్తూ భారతదేశాన్ని గొప్ప స్థానంలో నిలబెడుతున్నారు అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్రావు, నరేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ మన భూషణ్, జిల్లా కార్యదర్శి స్రవంతి,కేశవరావు,డివిజన్ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి, బిజెపి నాయకులు రవీందర్ రెడ్డి, రాంరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, రమేష్, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు జీవితంలో భాగం కావాలి

### పొదుపుతోనే ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధ్యం

### సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గద్దే యాదగిరి,

### సంఘం అధ్యక్షుడు పగిడిమర్రి సూర్యనారాయణ

**రాజేంద్రనగర్, జూన్ 23 (నమస్తే ఉదయం):** పొదుపుతోనే ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధ్యమని సత్యసాయి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్ వ్యవస్థాపక అధ్యక్షుడు గద్దె యాదగిరి, అధ్యక్షుడు పగిడిమర్రి సూర్య నారాయణ లు అన్నారు. పొదుపు సంఘం నిర్వహణలో పాలక వర్గ సభ్యులు సమిష్టిగా సంఘాభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని మార్కండేయ నగర్ లో గల సత్యసాయి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం 24వ వార్షిక సర్వ సభ్య సమావేశం సంఘం ఆవరణలో నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ... 2000వ సంవత్సరంలో 20 మంది సభ్యులతో కలసి ఏర్పాటు చేసిన తమ సంఘం ప్రస్తుతం 626 మంది సభ్యులతో 4 కోట్ల 44 లక్షల టర్నోవర్తో కొనసాగుతుందన్నారు. 2023 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి మార్చి 31వ తేదీ వరకు సంఘం లావా దేవిలు, ఆస్తులు అప్పులు, పసూళ్ళ చెల్లింపులకు సంబంధించిన బాధ్యతలకు సంబంధించిన వార్షిక నివేదిక చదివి సభ్యులకు వివరించారు. సభ్యులు ప్రతి నెల పొదుపు చేయడం ఎంత ముఖ్యమో వారు పొందే అప్పుల కిస్తులు వడ్డీతో చెల్లించడం అంతకంటే ముఖ్యమని గుర్తు చేశారు. సభ్యులు తమ కుటుంబ, ఆర్థిక అవసరాలకు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక



వడ్డీకి అప్పులు చేయకుండా నూతనంగా అనేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అప్పులు కోరే సభ్యుల ఆర్థిక అవసరాలను గుర్తించి సంఘం నిబంధనల ప్రకారం అప్పుల మంజూరీలో ఇతోధికంగా సేవలందిస్తున్నట్లు తెలిపారు. తమ సంఘం ఆధ్వర్యంలో కళ్యాణ మండపం నిర్మించాలని మహా సభ తీర్మాణం చేసిందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో సలహాదారులు ఏర్వ సత్యనారాయణ, పగిడిమర్రి వాసు, ఉపాధ్యక్షుడు మునగపాటి విష్ణు, ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్, సహాయ కార్యదర్శి కర్నాటి శ్రీనివాస్, కోశాధికారి కోట పవన్ కుమార్, పాలకవర్గ సభ్యులు విడెం రమేష్, కైరంకొండ శంకర్, శిరంమదాసు నరేందర్, గంజి నరేష్, బాత్కు విజయ్ కుమార్, బూనం భాను చందర్, గంజి ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు.

#### నూతన కార్యవర్గం...

సత్యసాయి పొదువు సంఘం వార్షిక సభ అనంతరం పదవీకాలం ముగిసిన సభ్యులకు అడిట్ వెంకటేష్, సలహా దారుల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. అనంతరం పాలక వర్గ సభ్యులుగా ఎన్నికైన సభ్యులు నూతన కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షుడుగా సూర్యనారాయణను మరో మారు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రధాన కార్యదర్శిగా కోటశ్యామ్ కుమార్, ఉపాధ్యక్షులుగా మునగపాటి విష్ణును ఎన్నుకోగా, సహాయ కార్యదర్శిగా కర్నాటీ శ్రీనివాస్, కోశాధికారిగా కోట పవన్ కమార్ నియమితులయ్యారు. పాలక వర్గ సభ్యులుగా విడెం రమేష్, కైరంకొండ శంకర్, శిరందాసు నరేందర్, గంజి నరేష్, కంది అశోక్, బాత్కు విజయకుమార్, బూసం భాను చందర్, గంజి ధనంజయ్ కొనసాగుతారని ఎన్నికల అధికారి, అడిటర్ వెంకటేష్ వెల్లడించారు. సలహాదారులుగా గద్దె యాదగిరి, ఏర్వ సత్యనారాయణ గద్దె కృష్ణ, పగిడిమర్రి వాసు వ్యవహరిస్తారని ఆయన తెలిపారు.

# గిరిజనులకు డీఎన్ఏ టెస్ట్ చేయాలి

### రాజస్థాన్ మంత్రి వ్యాఖ్యలపై దుమారం

**జైపూర్,(నమస్తే ఉదయం):** గిరిజనులకు డీఎన్ఏ పరీక్ష నిర్వహించాలంటూ రాజస్థాన్ విద్యాశాఖ మంత్రి మదన్ దిలావర్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై దుమారం రేగుతున్నది. గిరిజనులు హిందువులు కాదన్న బీఏపీ సభ్యుల వ్యాఖ్యలపై మంత్రి స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. వారు (గిరిజనులు) హిందువులా? కాదా? అన్న విషయాన్ని నిర్ధారించేందుకు డీఎన్ఏ పరీక్ష చేస్తామని పేర్కొన్నారు. బన్సవారా ఎంపీ రాజ్‌కుమార్ రోట్ మాట్లాడుతూ డీఎన్ఏ పరీక్ష కోసం తమ గోళ్లు, వెంట్రుకలు, రక్త నమూనాలను పంపాల్సిందిగా కోరుతూ ప్రచారం ప్రారంభిస్తానని హెచ్చరించారు.


**Printed and Published M. DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, HNO:6-2-4/1,Shivaram pally ,Rajendranager, Ranga Reddy Dist, Telangana State -500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally, NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.VANITHA REDDY. "RNI. Title- Code: TEL TEL 12232**. Cell: 89779 39135.